జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
మంగళవారం | 7 | జులై | 2026 • పేజీలు : 5

## గడపగడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అందాలి

**ఎమ్మెల్యే రాగమయి**

**బుగ్గపాడు,రుద్రాక్ష పల్లి అధ్యక్ష కార్యదర్శులు పదవులు**




**సత్తుపల్లి జూలై06(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అందించే కాంగ్రెస్ సంక్షేమ పథకాలు గడప గడపకు చేరాలని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి,బుగ్గపాడు గ్రామ కమిటీలను పిన్నమనేని దామోదర్ రావు, పరస రాఘువలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అందించే

మిగతా 2 లో...



## ప్రజావాణి దరఖాస్తులను
# సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు**

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజావాణిలో ప్రజలు సమర్పించే దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సత్వరమే పరిశీలించి, పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సానుకూల దృక్పథంతో పరిశీలించి, అర్హత ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు

మిగతా 2 లో...

## సీఎం పర్యటన ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలన



**ముఖ్యమంత్రి బహిరంగ సభకు జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధం**

**చింతకాని జులై 06ప్రజాజ్యోతి :** మండలంలో జగన్నాథపురం వద్ద సభా వేదిక, హెలిప్యాడ్, పార్కింగ్, భద్రతా ఏర్పాట్ల పై అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ముఖ్యమంత్రి పర్యటన కోసం అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురం(మత్కెపల్లి) వద్ద నిర్వహించనున్న బహిరంగ సభ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డిలతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పర్యవేక్షించి, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కోసం పకడ్బంది చర్యలపై వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ

మిగతా 2 లో...

## ముమ్మరంగా మెగా ఫుడ్ పార్క్ పనులు

**ఎమ్మెల్యే రాగమయి**

**ఆక్వా కంపెనీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**



**సత్తుపల్లి జూలై06 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో గల మెగా ఫుడ్ పార్క్, తెలంగాణ రాష్ట్ర సహాయ సహకారాలతో నిర్మిస్తున్న ఆక్వా కంపెనీ పనులను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఫుడ్ పార్క్ మొత్తం కలిగి తిరిగి పనులు ఎంత వరకు వచ్చాయి, ఎంత కాలంలో పూర్తి అవుతుంది అని వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఫుడ్ పార్క్ నిర్మాణం పనులు పూర్తయితే, చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాలకు ఉపాధి అవకాశం దొరుకుతుందని, దీని ద్వారా నిరుద్యోగ సమస్య కొంతమేరకు తీరుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనోపాధి దొరుకుతుంది కాబట్టి మనకు ఉపయోగ పడుతుందని అన్నారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్పర్సన్ రెహానా కమల్,చల్లగుండ్ల నరసింహారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ

**పరిశీలించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్**



**సత్తుపల్లి జూలై06(ప్రజా జ్యోతి)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ను ఎటువంటి తప్పులు లేకుండా, పారదర్శకంగా నిర్వహించాలని సబ్ కలెక్టర్, ఎన్నికల అధికారి అజయ్ యాదవ్ బిఎల్ఓ లను ఆదేశించారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి, పలు సూచనలు చేశారు.సత్తుపల్లి మున్సిపాలిటీలో 3 వ వార్డులో 190 వ పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ లెవెల్ అధికారులు నిర్వహిస్తున్న సర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎన్యుమరేషన్ ఫారాలలో 2002 జాబితాలో ఉన్న వారి వివరాలు, లేని వారి వివరాలు నమోదు, అలాగే బి ఎల్ ఓ ల దగ్గర ఉన్న ఫారం 6, 7, 8 ల పై ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బి ఎల్ ఏ లు సర్ కార్యక్రమానికి సహకరిస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. సర్ కార్యక్రమాన్ని పూర్తి జాగ్రత్తగా

మిగతా 2 లో...

# సీఎం పర్యటన ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలన

(మొదటి పేజీ తరువాయి...)

జూన్ 30న భారీ బహిరంగ సభ నిర్వహించి రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించినప్పటికీ, అప్పటి భారీ వర్షాలు, వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కార్యక్రమాన్ని వాయిదా వేయాల్సి వచ్చిందని కలెక్టర్ గుర్తుచేశారు. ఉప ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన సమీక్షలో కూడా వాతావరణ పరిస్థితులు అనుకూలించిన తర్వాత కొత్త తేదీని నిర్ణయిస్తామని వెల్లడించినట్లు తెలిపారు.వాతావరణ శాఖ జూలై 6వ తేదీ వరకు భారీ వర్షాల సూచనలు ఇచ్చిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి పరిస్థితులను నిరంతరం పరిశీలించిందన్నారు. అయితే ఊహించినంతగా వర్షాలు నమోదు కాకపోవడంతో సభ నిర్వహించాల్సిన ప్రాంగణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి గ్రౌండ్ పరిస్థితులను అంచనా వేస్తున్నామని అన్నారు.ప్రస్తుతం సభా ప్రాంగణం దాదాపు పూర్తిగా ఎండిపోయి కార్యక్రమం నిర్వహించేందుకు అనుకూలంగా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు, ప్రాంగణ పరిస్థితులు, ఇతర అంశాలపై వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించిన తేదీని ప్రభుత్వం త్వరలో అధికారికంగా ఖరారు చేస్తుందని, తేదీ నిర్ణయమైన వెంటనే ప్రజలకు అధికారిక సమాచారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అప్పటివరకు అన్ని శాఖలు పూర్తి సన్నద్ధతతో ఉండి అవసరమైన ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సభకు భారీ సంఖ్యలో రైతులు,ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లను ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని మిగిలిన పనులు సభా వేదిక నిర్మాణం, హెలిప్యాడ్ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్,ప్రజల కూర్చునే ఏర్పాట్లు, ప్రవేశ,నిష్క్రమణ మార్గాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ప్రోటోకాల్ ఏర్పాట్లు నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అలాగే సభకు హాజరయ్యే రైతులు,ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీటి సౌకర్యం,నిరంతర విద్యుత్ సరఫరా,పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు,అంబులెన్స్ సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, భద్రతా బందోబస్తు వంటి అంశాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్, రెవెన్యూ, పోలీసు,విద్యుత్,పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



(మొదటి పేజీ తరువాయి...)

జారీ చేశారు.ఖమ్మం అర్బన్ మండలం 15వ డివిజన్‌కు చెందిన సయ్యద్ రహమత్ బీ తాను అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నానని, సొంత ఇంటి స్థలం కూడా లేదని, డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు పంపిస్తూ, నిబంధనల మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.తిరుమలాయపాలెం మండలానికి చెందిన భానురేఖ టేకులపల్లి మహిళా ప్రాంగణంలో ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసినప్పటికీ, ఏఎన్ఎం సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ విషయంలో అధికారులు స్పందించడం లేదని దరఖాస్తు సమర్పించగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి విచారించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.నేలకొండపల్లి మండలం రెవెన్యూ గ్రామానికి చెందిన లక్కం వెంకన్న, బక్కయ్య, శ్రీనివాస్ లు సర్వే నంబర్లు 993లో 23 గుంటలు, 616లో 15 గుంటలు, 1004లో 12 గుంటలు, 1005లో 12 గుంటల భూమి ఉందని, సాధా బైనామా కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ పాస్ పుస్తకాలు అందలేదని తెలపగా, సంబంధిత తహసీల్దార్‌కు పంపిస్తూ విచారించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన వంగర రమాదేవి తన కుమార్తెకు కళ్యాణలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు కాలేదని తెలపగా సంబంధిత తహసీల్దార్‌కు పంపిస్తూ అర్హత మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిఆర్ఓ సిహెచ్ రామ్మూర్తి, జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏఓ కె.శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అందాలి



(మొదటి పేజీ తరువాయి...)

సంక్షేమ పథకాలు, గడపగడపకు అందించాలని, ఇప్పటికే ప్రతి ఇంటికి అందుతుందని, ఇంకా క్షేత్రస్థాయిలో అభివృద్ధి జరగాలంటే గ్రామ కమిటీల ద్వారా సాధ్యమవుతుందని అన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని, ఏకతాటిపై అందర్నీ ఒకటిగా చేయాలని, స్వార్థం, స్వలాభం కోసం పనిచేయవద్దని, మనందరి ధ్యేయం కాంగ్రెస్ పార్టీ ఆ ఉద్దేశంతోనే స్వచ్ఛమైన పరిపాలన అందించాలని కోరారు. ఇప్పటికే ప్రతి ఇంటికి సంక్షేమ పథకం వస్తుందని, లబ్ధిదారులు చెప్పడంతో ఆనందమయంలో గ్రామ కమిటీలు నడిచాయి. బుగ్గపాడు ఫుడ్ పార్క్ ప్రారంభమయ్యేసరికి అందరికీ ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తానని, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, రుద్రాక్ష పల్లి సర్పంచ్ పాయం నాగేంద్ర బాబు,ఉప సర్పంచ్ భూపతి రెడ్డి,బత్తుల భరత్ కుమార్,కొత్తూరు ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గోపాల్ రావు,కీసర రాంబాబు,తుమ్మూరు రవీంద్రబాబు, హలవాత్ అర్జున్,వార్డు మెంబర్లు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించాలని, తప్పులు ఉండరాదని, పారదర్శకంగా ఉండాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఎన్యుమరేషన్ ఫారాలు ఇచ్చిన వారందరు తిరిగి ఇస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా అందుబాటులో లేకుంటే మరోసారి ఆ ఇంటిని సందర్శించి అలాంటి వారి వివరాలు కూడా నమోదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ మల్లీశ్వరి,సూపర్వైజర్ వెంగళరావు, బి ఎల్ ఎ మల్లెల్లి అనిల్, ఎన్నికల పరిశీలకులు మధు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి నా ముందున లక్ష్యం

**వెలుగు నింపిన సర్పంచ్ ధీరావత్ అశోకరాణి.**

**మధ్య శాఖ పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షుడు. రాధా కృష్ణమూర్తి.**





**నేలకొండపల్లి, జులై 6 ప్రజా జ్యోతి:** నేలకొండపల్లి మండల కేంద్రంలోని మంగాపురం గ్రామంలో ముత్యాలమ్మ గుడికి వెళ్లే మార్గంలో, ఎప్పుడు అంధకారంగా ఉండేది. సర్పంచ్ అశోక రాణి చొరవ తీసుకొని ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి వెళ్లే మార్గంలో విద్యుత్ స్తంభాలు పునర్దించి, ఆ వీధిలో నూతన వెలుగు నింపారు.. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... మంత్రి చొరవతో, విద్యుత్ స్తంభాలను నిర్మించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఇదే మార్గంలో స్మశాన వాటిక ఉండటంతో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులు ఆదేశించారు . అలాగే ఈ వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వీధులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వీధిలో ఉండే చెత్తను ట్రాక్టర్లు మాత్రమే వేయాలని, గ్రామస్తులను కోరారు, సర్పంచ్ కు వీధి వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మధ్య శాఖ పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు రాధాకృష్ణమూర్తి, ఉప సర్పంచ్ నాగరాజు, బుడక, ట్రాలీ వెంకటేష్, భూక్య కళ్యాణి , రంజిత్, గోప్రియ నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సేవలకు గుర్తింపుగా అంబటి శాంతయ్యకు ఘన సన్మానం



**చింతకాని జులై 06ప్రజాజ్యోతి :** నాలుగు దశాబ్దాలకు పైగా విద్యారంగంలో విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన నాగులవంచ గ్రామానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్యను సీపీఎం నాయకులు ఘనంగా సన్మానించారు. నాగులవంచలోని వీవీసీ కళ్యాణ మండపంలో నిర్వహించిన సీపీఎం శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రమశిక్షణ, విలువలు పెంపొందించడంలో అంబటి శాంతయ్య విశేష కృషి చేశారని కొనియాడారు. విద్యా సేవలను గుర్తించి సమాజం గౌరవించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజానికి సేవలందించిన వ్యక్తులు యువతకు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య, సీఐటీయూ రాష్ట్ర నాయకులు కళ్యాణపు వెంకటేశ్వర్లు, సీపీఎం డివిజన్, మండల నాయకులతో పాటు తోటకూరి వెంకటనరసయ్య, ఆలస్యం రవి, రౌతు అప్పారావు, కందరబోయిన కొండలరావు, మేరా సాహెబ్, అన్నెగాని వీరబాబు, సామినేని అప్పారావు, కన్నెగాని కృష్ణ, అంబటి ఖాదర్, మద్రి శ్రీను, కంభం శ్రీను, హుస్సేన్ సాహెబ్, యరదేశి నరసింహారావు, లింగం సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగజ్జీవన్ రావు వర్ధంతి వేడుకలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని తక్కెళ్లపాడు గ్రామం లో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ ముక్కర రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మెన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి పి సి సి సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి ఉప సర్పంచ్ కూరపాటి రమేష్ పంచాయతీ కార్యదర్శి యం.శ్రీనివాస్ , జీ పి ఓ డి రమేష్ బాబు ,వార్డు సభ్యులు గట్టిగుండే వెంకట్ ,శీలం రామిరెడ్డి కురవటి రాజేశ్వరి కూరపాటి మరియమ్మ కురవటి మార్తమ్మ ,గ్రామ పెద్దలు కూరపాటి నాగేశ్వరావు కూరపాటి చిన్న స్వామి కూరపాటి బెంజిమెన్ పార్శపు ప్రసాద్ గారు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మతల్లి వార్షిక బ్రహ్మోత్సవం





- **మహా అన్నదానం నిర్వహించిన ఆలయ కమిటీ**

**కారేపల్లి, జూలై 6, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో పురాతన దేవాలయమైన శ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో సోమవారం వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల రెండో రోజు ఆలయంలో అర్చకులు ముక్కా మాల మల్లిఖార్జున శర్మ, సురేష్ శర్మల ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృత అభిషేకములు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులతో కుంకుమ పూజలు, గణపతి, మృత్యంజయ నవగ్రహా శాంతి పూజలు జరిపించారు. అనంతరం ఆలయం కమిటీ అధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదానాన్ని సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్ (టోనీ), మాజీ వైస్ ఎంపీపీ దంపతులు ఇమ్మడి రమాదేవి–తిరుపతిరావులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తురక నారాయణ, పెర్ని వెంకటేశ్వర్లు, పొలగాని శ్రీ నివాసరావు, పెద్దమ్మ సత్యనారాయణ, తురక రాంబాబు, పాసిన్ని నాగేశ్వరరావు, పోతు రాములు, ఓరుగంటి రంగనాథ్, ఎనిక రవి, చింతల సంపత్, యర్ర మాధవ్, తురక రవి, మల్లేష్, యవగందుల మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తో మంచి లాభాలు

- **మధిర ఉద్యాన అధికారి ఏ. విష్ణు**



**బోనకల్, జులై 6 (ప్రజా జ్యోతి):** మండలంలోని లక్ష్మిపురం, తూటికుంట్ల, గోవిందాపురం గ్రామలలో అదేవిధంగా చింతకాని మండల కేంద్రంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ ను స్థానిక రైతులచే మధిర ఉద్యాన అధికారి ఎ.విష్ణు సోమవారం ప్రారంభించారు. రైతుల వ్యవసాయ భూమిలో 2907 ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వ్యవసాయేతర పంటల్లో మంచి లాభాలు ఉన్న ఆయిల్ పామ్ తోట నాటుకోవడం మంచిదని, పామ్ ఆయిల్ సాగులో అంతర పంటగా వక్క, కోకో, మునగ, సుగంధ పంటలు వేసుకోని ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ జజాల నవ్య, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో డ్రైనేజీ పై డీవైఎఫ్ఐ వినతి



**కారేపల్లి, జూలై 6, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి మురుగునీటిమయంగా మారి ప్రజలను అవస్థల పాలు చేస్తుందని, అపరిశుభ్రతపై అధికారులు స్పందించాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో వినతిప్రతం అందజేశారు. వర్షపు నీరు, ఇళ్ళలో వాడుకుంటున్న నీరు రోడ్లమీదకు వచ్చి రోడ్లపై నడవలేని పరిస్ధితి ఉందని వినతిలో తెలిపారు. ఈసందర్భంగా డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆదెర్ల వినయ్ కుమార్ మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కారేపల్లి వీధులలో మురుగునీరు నిలువ ఉంటుందన్నారు. మసీదు రోడ్డు, మోడల్ స్కూల్ రోడ్డు , కారేపల్లి బస్టాండ్ సెంటర్, బీసీ కాలనీ, భరత్ నగర్, అంబేద్కర్ నగర్ లలో రహదారిపై మురుగునీటితో పాటు ఖాళీగా ఉన్న ప్లాట్లలో పిచ్చి మొక్కలు పెరిగి పందులు. దోమలు. కుక్కలకు నేలవుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అస్ధవ్యస్త పారిశుధ్యంపై అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకుంటున్న దాఖలా లేదని విమర్శించారు. వర్షాకాలం కావడంతో పరిస్థితి మరి అధ్వానంగా మారి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్ధితి నెలకొన్నదని, ప్రజలు రోగాల భారిన పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు జబ్బులు బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పారిశుధ్య చర్యలు చేపట్టకుంటే డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో బాధిత ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. వినతిపత్రం అందించిన వారిలో డివైఎఫ్ఐ మండల నాయకులు గాదే నరేష్, చిలుముల భరత్, సంపత్ తదితరులు ఉన్నారు.

## ప్రతి పౌరుడికి ఓటు హక్కు అందేలా చూడటం మన బాధ్యత

- **మోటమర్రి గ్రామ సర్పంచ్ మర్రి సురేష్**



**బోనకల్, జులై 6(ప్రజా జ్యోతి ):** కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (సర్ )లో భాగంగా మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలో సోమవారం ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నాయకుడు బోజడ్ల అప్పారావు ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వయంగా సమర్పించారు. గ్రామ సర్పంచ్ మర్రి సురేష్, ఉపసర్పంచ్ బక్క కిరణ్ కుమార్ మాట్లాడుతూ... గ్రామంలోని అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు అందేలా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఓటరు జాబితాలోని పొరపాట్లను సరిదిద్దేందుకు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేస్తున్నామని తెలిపారు.ఫారాలు ఎలా పూరించాలో తెలియక చాలామంది ఓటర్లు అయోమయానికి గురవుతున్నారని, అందువల్ల గ్రామంలోని చదువుకున్న యువకులు, విద్యావంతుల సహకారంతో ఫారాల్లో వివరాలను నమోదు చేసి, ఓటర్ల సంతకాలు తీసుకుంటూ వారికి సహాయం చేస్తున్నామని తెలిపారు. ఇటీవల 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మర్రి సురేష్, ఉపసర్పంచ్ బక్క కిరణ్ కుమార్, టీడీపీ నాయకుడు బోజడ్ల అప్పారావు, గ్రామ సెక్రటరీ భూక్య రాకేష్, వీఆర్వో సరిత తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నలుగురు నిందితులు రిమాండ్




**కారేపల్లి, జూలై 6, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలో గల ఓ కళాశాల నుండి ఇంటర్ చదువుతున్న బాలికను కిడ్నాప్ చేసిన నలుగురు వ్యక్తులపై కిడ్నాప్, పోక్సో కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్ కు తరలించినట్లు కారేపల్లి ఎస్సై బి.గోపి తెలిపారు .కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు తెలిపారు.ఖమ్మం పట్టణంలోని టేకులపల్లి ప్రాంతంలో నివాసముంటూ నిందితుడికి సహకరించిన మరో ముగ్గురు మహిళలను కూడా ఈ కేసులో అరెస్ట్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## కొడుకును హత్య చేసిన తండ్రి అరెస్ట్

- **ఇల్లు అమ్మకానికి అడ్డుగా ఉన్నాడనే కక్షతో హత్య రోకలి బండ ఆటో స్వాధీనం**

**కల్లూరు, జూలై 06 :** ప్రజా జ్యోతి కల్లూరు మండలం అంబేద్కర్ నగర్ కాలనీలో తన సొంత కుమారుని హత్య చేసిన తండ్రిని పోలీసులు అరెస్టు చేశారు. సత్తుపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి సీతారాములు అలియాస్ జాన్ మార్క్ తండ్రి రాములు అలియాస్ రామప్ప చెడు వ్యసనాలకు బానిసై గతంలో పలు నేరాలకు పాల్పడి పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. వ్యసనాలకు డబ్బులు అవసరమవడంతో కుటుంబం నివసిస్తున్న ఇంటిని అమ్మేందుకు ప్రయత్నించగా భార్యతో పాటు కుమారుడు కిరణ్ కుమార్ తీవ్రంగా వ్యతిరేకించాడు. దీంతో కుమారుడు అడ్డుగా ఉన్నాడనే కక్ష పెంచుకున్న సీతారాములు ముందస్తు ప్రణాళికతోనే ఈ నెల 03న కుమారుడిని కల్లూరు లోని ఓ బెల్టు షాపుకు తీసుకువెళ్లి మద్యం తాగించాడు అనంతరం ఇంటికి తీసుకువచ్చి మద్యం మత్తులో గాఢ నిద్రలో ఉన్న సమయంలో రోకలి బండతో తలపై బలంగా మోదాడు. తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో పడిపోయిన కుమారుడు మృతి చెందాడని భావించిన నిందితుడు తన ఆటోలో అక్కడి నుండి పరారయ్యాడు గత రెండు రోజులుగా ఆంధ్రప్రదేశ్లోని తిరువూరు విస్సన్న పేట ప్రాంతాల్లో తిరిగిన అతడు సోమవారం కల్లూరు వైపు వస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ముగ్గు వెంకటాపురం గ్రామ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని అంగీకరించిన నిందితుడి వద్ద నుంచి ఆటో హత్యకు ఉపయోగించిన రోకలి బండ కత్తిని మధ్యవర్తుల సమక్షంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందతుడిని రిమాండ్ నిమిత్తం సత్తుపల్లి న్యాయస్థానంలో హాజరుపరచునున్నట్లు సత్తుపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ కేసు ఛేదించి నిందితుడిని అరెస్టు చేసిన పోలీసు బృందంలో సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తు లింగయ్య ఆధ్వర్యంలో కల్లూరు ఎస్ ఐ డి. హరిత, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమం



**మధిర, ప్రజా జ్యోతి** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మధిరలో 2026–27 విద్యా సంవత్సరానికి ప్రవేశం పొందిన ప్రథమ సంవత్సరం విద్యార్థుల కోసం ఓరియెంటేషన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కళాశాల విద్యా విధానం, నిబంధనలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. కళాశాల అందిస్తున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.డా. ఎస్. ఇందిర మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. డా. పి. సుజాత మాట్లాడుతూ ఉన్నత విద్య ప్రాముఖ్యతను వివరించి, ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను వెలికితీసేందుకు నిరంతరం కృషి చేయాలని కోరారు.అనంతరం అధ్యాపకులు కళాశాల అకాడమిక్ క్యాలెండర్, హాజరు నిబంధనలు, పరీక్షల విధానం, గ్రంథాలయ వినియోగం, విద్యార్థి సహాయ కార్యక్రమాలు, కెరీర్ అవకాశాలపై విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు ప్రథమ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## మా గ్రామ కరెంటు సమస్య తీర్చిన ఎమ్మెల్యే, కరెంట్ అధికారులకు ధన్యవాదాలు

- సర్పంచ్ ఉండం రాఘవులు



**కారేపల్లి, జూలై 6, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం గుట్ట కింద గుంపు గ్రామంకు భాగ్యనగర్ తండా సబ్ స్టేషన్ నుంచి సీతారాంపురం మీదుగా పొలాల్లో నుంచి గుట్టల మీదుగా కరెంటు సప్లై ఇచ్చి ఉన్నారు. దానివల్ల ఎప్పుడు వర్షాలు వచ్చినా గాలి దుమారం వచ్చిన కరెంటు వైర్లు తెగి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం జరిగేది దానివల్ల గ్రామస్తులకు బోర్ల ద్వారా మంచినీరూ అందకపోయేది, అట్టి సమస్య గురించి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయటం జరిగింది . సోమవారం విద్యుత్ డి ఈ, వై.రమేష్ కుమార్,ఏ డి ఈ, ఎం డి యాసీన్, ఏ ఈ, సి ఎచ్ వెంకన్నల ప్రత్యేక చొరవతో సీతారాంపురం లాంగ్ ఫీడర్ నుంచి కనెక్షన్ తొలగించి భాగ్య నగర్ తండా ఫీడర్ నుంచి గుట్ట కింద గుంపు వరకు నాలుగు స్తంభాల ద్వారా కొత్త కనెక్షన్ ఇచ్చి గుట్ట కింద గుంపు గ్రామపంచాయతీ కరెంటు సమస్యను తీర్చారు.మా ఊరి సమస్యను తీర్చినందుకు ఎమ్మెల్యే, విద్యుత్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో గుట్ట కింద గుంపు గ్రామ సర్పంచ్ ఉండం రాఘవులు , జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్, ఏ ఎల్ ఎం లు మోహన్, రమేష్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణికురాలకు అస్వస్థత...!



**నేలకొండపల్లి, జూలై 6 ప్రజా జ్యోతి :** ఆర్టీసీ లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికురాలు అస్వస్థతకు గురైంది. ప్రయాణికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం కోదాడ నుంచి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్సులో మహబూబాబాద్ జిల్లా, మరిపెండ మండలం లోని ఎరజర్ల గ్రామానికి చెందిన ఎలగాల కీతమ్మ ఆమె భర్త వెంకన్నలు కోదాడ నుంచి ఖమ్మం వెళ్తున్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో కొద్ది దూరం వెళ్లగానే బస్సులో ఉన్న కీతమ్మ అస్వస్థతకు గురై బస్సులో సీటులోనే పడిపోయింది. దీంతో సహాచర ప్రయాణికులు విషయం ను డ్రైవర్ కు చెప్పటంతో వెంటనే బస్సు ను నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ వద్దకు తీసుకెళ్లారు. అపస్మారక స్థితిలో ఉన్న కీతమ్మ కు ప్రధమ చికిత్స చేయించారు. కోలుకున్న తరువాత ఆమె తో పాటు ప్రయాణికులు అంతా కలిసి ఆదే బస్సులోనే ఖమ్మం వెళ్లారు.

## ఓటరు జాబితా పనులు వేగవంతం చేయాలి సబ్ కలెక్టర్

**కల్లూరు జూలై 06:** ప్రజా జ్యోతి ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ 2026 కార్యక్రమంలో భాగంగా కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సోమవారం సత్తుపల్లి పట్టణంలోని పోలింగ్ కేంద్రాల నెంబర్లు 190 194 లను సందర్శించి గణన వివరాల పత్రాల డిజిటలీకరణ పనులను పరిశీలించారు. ఆయన గణన వివరాల పత్రాల వివరాలను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి కచ్చితంగా నమోదు చేయాలని బూత్ స్థాయి అధికారులు సంబంధిత సిబ్బందికి సూచించారు. డిజిటలీకరణ పనులను నాణ్యతతో పాటు వేగవంతం చేయాలని ఆదేశించారు పనుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించిన మోదుచాలని సంబంధిత అధికారులు సూచించారు.



# పిఆర్సి 2023 వెంటనే ప్రకటించాలి

- జిల్లా అసోసియేట్ అధ్యక్షులు టి. రత్న కుమార్



**బోనకల్, జులై 6(ప్రజా జ్యోతి ):** ఉపాధ్యాయుల పిఆర్సి 2023 ను వెంటనే ప్రకటించాలని జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు టి. రత్నకుమార్ అన్నారు. పి టిఆర్టియు బొనకల్ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా పూర్వ అధ్యక్షులు వై. వేంకటేశ్వర రావు ముష్టికుంట్ల నందు సోమవారం ప్రారంభించారు. మండ ల ఉపాధ్యయుల సమస్యల సేకరణ– సభ్యత్వ నమోదు లో భాగంగా విచ్చేసి, జడ్పీహెచ్ఎస్ ముష్టికుంట్ల లో జిల్లా పి ఆర్ టి యు పూర్వ అధ్యక్షులు వై వేంకటేశ్వర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యా రంగం ఎన్నో సమస్యల వున్నాయి. ఆ సమస్య లు పరిష్క రించే భాధ్యత మన ప్రజా ప్రభుత్వం పై వున్నది. ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల పై ఎన్నో వరాల కురుపించి, అధికారంలో వచ్చిన తరువాత అన్ని మరచి, వేల కోట్ల రూపాయల బకాయి లు ఇవ్వకుండా 2 సంవత్సరాలైనా పూర్తి చెల్లింపు చేయడం లేదన్నారు. పి ఆర్ సి గడువు దాటి మూడేళ్లయిన ఆ ప్రకటన లేనే లేదన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు సిపిఎస్ రద్దు, పెండింగ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఏకీ కృత రూల్స్ అమలు, పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, డిమాండ్ చేశారు.సమాజం లో ఉపాధ్యాయుల ను చిన్న చూపు చూపే విధంగా ఉపాధ్యాయులకు బడిలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం అని ప్రకటించడం చాలా విడ్డూరంగా వుందన్నారు. దీనిని గర్విస్తున్నాం. కానీ మా దీర్ఘ కాలం పెండింగ్ లో వున్న ఆర్థిక సమస్యలు , పెండింగ్ డి ఎ లు, పి ఆర్ సి ప్రకటించి ఆర్థిక స్వంత న చేకూర్చాలని, మేము దాచుకున్న మా జిపిఎఫ్ సొమ్ము, టీఎస్జిఎల్ఐ సొమ్ము , రిటైర్ మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందించాలని, పాఠశాలలో ఉపాధ్యయ ఖాళీ లు నింపాలని, బదిలీ లు వెంటనే చేపట్టాలని , అన్ని కార్పొరేట్ ఆసుపత్రులు లలో వైద్యం జబ్బు నయం అయ్యే వరకు ట్రస్టు ఖర్చు భరించాలని, వెంటనే ఆరోగ్య కార్డ్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కే రామ్మోహన్రావు, ప్రధాన కార్యదర్శి మద్దినేని వెంకటేశ్వర్లు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాస్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ రావు, మండలఉపాధ్యక్షులు ఎన్. రవి కిరణ్ , మండల మహిళా అధ్యక్షురాలు ఝాన్సి రాణి, జ్యోతిర్మయి , సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 40 వ వర్ధంతి వేడుకలు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ శ్రీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 40 వ వర్ధంతిని పురస్కరించుకొని ముందుగాజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు శ్రేణులతో కలిసి స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు,భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి,సామాజిక న్యాయానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని ఈరోజు ఆయన వర్ధంతి సందర్భంగా ఆయనను స్మరిస్తూ నివాళులు అర్పించడం మన బాధ్యత అని ఆయన స్వాతంత్ర్య పోరాటంలో చురుకైన పాత్రను పోషించారని అంటరానితనం నిర్మూలనకు, దళిత హక్కుల పరిరక్షణకు తన తుది శ్వాస వరకు కృషి చేశారని,30 సంవత్సరాలకు పైబడి కేంద్ర మంత్రిగా రికార్డు సృష్టించారని,1971 లో ఇండో పాక్ యుద్ధ సమయంలో భారత రక్షణ మంత్రి గా కీలక బాధ్యతలు నిర్వహించారని, హరిత విప్లవానికి,వ్యవసాయ ఆధునీకరణకు గణనీయంగా దోహదపడ్డారని అనేక సేవలు అందించిన ఆయన చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగించటమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, విప్లవ కుమార్,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కిలారు అనిల్ కుమార్, కొట్టే రాజశేఖర్,శ్రీలత, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,గడ్డం వెంకటయ్య, ధోన్ వాన్ వెంకట్రావు, జోగేందర్, అజ్గర్,గడ్డికొప్పుల ఆనందరావు,తలారి నాగభూషణం, రజీ భాయ్,రాకేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతో సాయివర్ధన్ పుట్టినరోజు వేడుకలు



**మధిర ప్రజా జ్యోతి** మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత,రామనాథం దంపతుల కుమారుడు సాయివర్ధన్ పుట్టినరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్,ఆదరణ ఫౌండేషన్,మదర్ థెరిస్సా సేవా సదనంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.నిరాశ్రయులు, అవసరమైన వారికి ప్రేమతో భోజనాలను ఏర్పాటుచేసి సేవా భావాన్ని చాటుకున్నారు.ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించిన మధిర సేవాసమితి సభ్యులు,సామినేని సుజాత రామనాథం కుటుంబం సమాజ సేవలో ఎల్లప్పు డూ ముందుండాలని ఆకాంక్షించారు.సోమవారం పుట్టినరోజు జరుపుకున్న వారి కుమారునికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు, ఆయన ఆయురారోగ్యాలతో, విద్యా విజయాలతో, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారలేరు.సామినేనిసుజాత రామనాథం కుటుంబ స భ్యులు ఎల్లప్పుడూ సుఖసంతోషాలు,ఐశ్వర్యం, ఆరోగ్యంతో వర్ధిల్లాలని, మరి న్ని సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు.

## పేద యువతి పెళ్లికి బాసటగా బీఆర్ఎస్ నాయకులు

- వివాహ ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం

**చింతకాని, జూలై 6 ప్రజాజ్యోతి :** మండలంలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన మడిపల్లి గురువులు మనుమరాలు శిరీష వివాహానికి బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ గురిజాల ఝాన్సీ, వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు దంపతులు ఆర్థిక సహాయం అందించారు.చిన్న వయస్సులోనే తల్లిదండ్రులను కోల్పోయిన శిరీష వివాహం త్వరలో జరగనున్న నేపథ్యంలో, పెండ్లి ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.నిరుపేద కుటుంబాలకు తమ వంతు సహాయం అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని వారు తెలిపారు.



# ఆర్టీసీ డిపోను సందర్శించి ఈడి సోలోమన్

**సత్తుపల్లి జూలై06(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి ఆర్టీసీ డిపోను సోమవారం కరీంనగర్ జోన్ సందర్శించారు. ఈ సందర్భంగా డీపో గ్యారేజీలో ఉద్యోగులతో సమావేశమయ్యారు. వనమహోత్సవంలో ఆర్ఎం సరిరాంతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం బస్టాండ్ ను పరిశీలించి డీఎం లక్ష్మీనారాయణ కు పలు సూచనలు,సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల నివారణ కోసం, డ్రైవర్లు ఎప్పటికప్పుడు బస్సులను ఎటువంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని, ముందుగా ఎలక్ట్రికల్ ప్రాబ్లమ్స్ ఏమన్నా ఉన్నాయా అని గమనించుకోవాలని సూచించారు. బ్రేక్ డౌన్ లేకుండా చూసుకోవాలని మళ్లీ జరగకుండా టెక్నికల్ సెమినార్లు అధికారులతోపాటు హైదరాబాద్ యాజమాన్యాలతో నిర్వహించాలని సూచించారు. ఆదాయం ఖర్చు రెండు ఒకేలాగా చూస్తామని వాటి నియంత్రణ ఉన్నప్పుడే డిపో ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చునన్నారు. ముఖ్యంగా డిపో ఉద్యోగుల సంరక్షణ, ఆరోగ్యం ధ్యేయంగా పనిచేస్తున్నామని, వారికోసం రెస్ట్ రూమ్, రెస్ట్ టైం వంటి అదనపు సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రయాణికులకు బస్సులు సమయాలు తెలిసేలా వెల్కమ్ గ్రీటింగ్స్ డ్రైవర్లు, కండక్టర్ చేత చెప్పిస్తున్నామని, దీంతో మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు వారి సలహాలు సూచనలు తీసుకుంటున్నామని, దీంతో వారిని గమ్యస్థానానికి వారిని సురక్షితమైన చేర్చే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా ఆర్టీసీలో ఓపీఆర్ఎస్ సర్వీసులను వినియోగించుకోవాలని, గమ్యం యాప్, ఆన్ లైన్ లో టికెట్ బుకింగ్ సెల్ ఫోన్ ద్వారా ముందుగానే రిజర్వేషన్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్ఎం సాయిరాం,డిపో మేనేజర్ గురజాల లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితీ, ఉద్యోగులు పాల్గొన్నారు.




## గుర్తు తెలియని వ్యక్తులు... వీధి లైట్లు తీస్తున్నారని కాలనీ వాసులు జాగారం

- పట్టుకునేందుకు కాలనీ జల్లెడ పట్టిన యువత

**నేలకొండపల్లి, జులై 6 ప్రజా జ్యోతి:**ఒకటి కాదు..రెండు కాదు.. ఏకంగా నెల రోజులు గా అర్ధరాత్రి వేళలలో కాలనీ మొత్తం కు విద్యుత్ సరఫరా ను తీస్తున్నారు... ఎవరైనా తిరిగి కనెక్షన్ ఇస్తే తిరిగి మళ్లీ విద్యుత్ సరఫరా లేకుండా చేస్తున్నారు..వారిని పట్టుకునేందుకు కాలనీ యూత్ తెల్లవార్లు జాగారం చేశారు...వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో ఎస్సీ, బీసీ కాలనీ లో గత నెల రోజులు గా గుర్తు తెలియని వ్యక్తులు వీధి లైట్లు వెలగకుండా. అర్ధరాత్రి లు సరఫరా ను కట్ చేస్తున్నారు. దీంతో కాలనీ లోని రెండు 'వార్డులు కూడ అంధకారంలో ఉంటున్నాయి. కొంత మంది తిరిగి వీధిలైట్ల యంసీబీ ని కలిపినప్పటికీ మళ్లీ కట్ చేస్తున్నారు. ఇక చేసేది "లేక పంచాయతీ వార్డు సభ్యులు కొడిరెక్క వినోద్ ఆధ్వర్యంలో కాలనీ యూత్ అంతా కాలనీ లో జల్లెడ పట్టారు. వారిని పట్టుకునేందుకు ఆది, సోమవారం రాత్రులలో కాలనీ లో యూత్ సభ్యులు అంతా జాగారం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కొడిరెక్క వినోద్, మన్నే నరేష్, బోడ ఉపేందర్, మందా సైదులు, నూకల సురేష్, పల్లపు నవీన్, బూరుగుగడ్డ కృష్ణ, ఇసుకుల శ్రీను, కోడిరెక్క శ్రీకాంత్, లింగం సత్యసాయి, తెలకపల్లి మోహాన్, గుర్రం జాషువా తదితరులు పాల్గొన్నారు.



## కూల్ డ్రింక్ అడిగి.... తెచ్చే లోపు గల్లా పెట్టేతో పరారు

- వెండి పట్టీలు, నగదు చోరీ గుర్తించి పోలీసులకు పట్టించిన వైనం

**నేలకొండపల్లి, జులై 6 ప్రజా జ్యోతి:**ఓ వృద్ధుల కిరాణ దుకాణం కు వెళ్లిన యువకుడు.. కూల్ డ్రింక్ అడిగాడు... తెచ్చే సరికి.... గల్లా పెట్టే పట్టుకుని పరారైయ్యాడు...దొంగ ను గుర్తించి 'పోలీసులకు అప్పగించిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... నేలకొండపల్లి మండలం లోని బుద్దారం గ్రామానికి చెందిన కాటేపల్లి నాగమణి అనే వృద్ధులాలు కిరాణం దుకాణం నిర్వహిస్తున్నారు. చెరువుమాధారం గ్రామానికి చెందిన ఓ యువకుడు దుకాణం వద్దకు వెళ్లి కూల్ డ్రింక్ అడిగాడు... నాగమణి అనే వృద్ధురాలు డ్రింక్ తీసుకొచ్చే లోపు ఏకంగా గల్లా పెట్టే ను చోరీ చేసి పరారయ్యాడు...బాధితురాలు బయటకు వచ్చి చూడగా కనిపించలేదు. గల్లా పెట్టే చూస్తే కనిపించటం లేదు...దీంతో స్థానికులను ఆసమయంలో వచ్చిన యువకుడు గురించి ఆరా తీశారు. ఆ యువకుడు చెరువుమాధారం గ్రామానికి చెందిన వాడిగా గుర్తించారు. గల్లా పెట్టేలో రూ.4 వేల నగదు, జత వెండి పట్టీలు ఉన్నాయని బాధితురాలు పేర్కొంది. బాధితుల బంధువులు చోరీ చేసిన యువకుడు ఇంటికి వెళ్లి విచారించగా...నగదు మాత్రమే తీశానని చెప్పాడు. దీంతో సదరు యువకుడు ను పోలీసులకు అప్పగించారు.

## విద్యారంగంలో ఎన్నో సంస్కరణల సృష్టికర్త దేశ సమగ్రత కోసం పాటుపడ్డ దేశభక్తుడు

- బీజెవైయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్



**నేలకొండపల్లి, జులై 6 ప్రజా జ్యోతి:**విద్యా రంగంలో ఎన్నో మార్పుల కోసం అనేక సంస్కరణలు చేపట్టిన సృష్టికర్త డాక్టర్.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని బీజేవైయం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్ గౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి ని నిర్వహించారు. ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...భారతదేశ సమగ్రత కోసం, ఐక్యత కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన గొప్ప దేశభక్తుడు అన్నారు. ఏక్ దేశ్ మే దో విధాన్ . దో ప్రధాన్ ఔర్ దో * నిషాన్ నహీ చలేంగే అని ఆయన గర్జించారన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన సేవలు మరవలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, భువనాసి దుర్గారావు, మల్లెబోయిన గోవిందరావు, పురాణం దికవార్, కొండా హర్షవర్ధన్, సూరేపల్లి జ్ఞానరత్నం, షేక్ షర్ఫుద్దున్, సయ్యద్ మోహినుద్దీన్, గెల్లా చక్రపాణి, ఎలిగేటి గిరి, పుట్టా సత్యనారాయణ, పిట్టల సూరిబాబు, తేజావత్ నాగరాజు, కాళంగి వెంకటేశ్వర్లు, గెల్లా నాగసాయి, బానోత్ శ్రీనివాసరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జివన్ రావు వర్ధంతి నివాళులు అర్పించిన యువత



**వేంసూరు జులై 6 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రావు వర్ధంతి వేడుకలు యువకులు చాలా ఘనంగా నిర్వహించారు పూలమాలలు వేసి కొబ్బరి కాయలు కొట్టి ఆయన వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు ప్రతి గ్రామపంచాయతీలో కూడా డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు ఫోటోకు నివాళులు అర్పించారు.దళిత, బహుజనుల హక్కుల కోసం పోరాడిన సామాజికవేత్త సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా పెద్ద ఎత్తున యువకులు పాల్గొని ఘన నివాళులు అర్పించటం నిజంగా చాలా గొప్ప విషయం ఆయన చేసిన సేవలు మేము మరచిపోలేము ఆయనకు ఘన నివాళి అర్పించడమే ఆయన జ్ఞాపకం చేసుకోవటమంటూ యువకులు చెప్పుకొచ్చారు.



## సి వి ఆర్ చిట్ ఫండ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని రామన్నపాలెం హై స్కూల్ లో పి ఈ టి గా పనిచేస్తున్న అజీమ్ కోరికపై పాఠశాల విద్యార్థులకు సోమవారం సివి ఆర్ చిట్ ఫండ్స్ అధినేత చెరుకూరి వెంకటేశ్వరరావు వితరణతో విద్యార్థులకు మధిర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొండితోక సుధాకర్ చేతుల మీదగా పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు వారికున్న అవకాశాలను ఉపయోగించుకొని ఎదగాలని కోరారు. పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసినందుకు వ్యాయామ ఉపాధ్యాయులు అజీమ్ సి సి వి ఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేల్పుల జయరాజ్ సీనియర్ ఉపాధ్యాయులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫైలేరియా నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఫైలేరియా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సోమవారం బనిగండ్లపాడు గ్రామంలో పరీక్షలు నిర్వహించారు. మండలంలో సోమవారం నుంచి ఈ నెల 14 వ తేదీ వరకు ట్రాన్స్ మిషన్ అసెస్ మెంట్ సర్వే(టీఏఎస్)నిర్వహిస్తున్నట్లు, జిల్లా అధికారులు గుర్తించిన ఎర్రుపాలెం, బనిగండ్లపాడు, మలాపురం,గ్రామాలలో సర్వే ఉంటుందని, ఈ 3 గ్రామాలలో గుర్తించిన గృహాలలో 20 ఏళ్లు నిండిన వారికి పరీక్షలు చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో 105మందిని పరీక్షించి ఎవరికైనా ఫైలేరియా నిర్ధారణ అయితే చికిత్స అందిస్తామని, అంతేకాక ఇళ్ల చుట్టు ప్రక్కల దోమల నియంత్రణ చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ కాంతమ్మ, హెచ్ ఇ ఓ భాస్కరరావు, ల్యాబ్ టెక్నీషియన్ నస్రత్, హెల్త్ అసిస్టెంట్లు. సాయి రెడ్డి, సుధాకర్, గాంధీరెడ్డి, వెంకటేశ్వరెడ్డి ఆశా కార్యకర్తలు సుధ, ధనలక్షి , మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.